ఇంటికి వెళ్ళాలనే ఆత్రంతో వడిగా నడిచి వెళ్తున్నాను. వెనకనుంచి ఎవరో పిలిచినట్లైంది. కాని నేను నడుస్తూనే వున్నాను పిలిచినవారెవరో నిర్ధారణంగాక.

"ఇదుగో మిమ్మల్నేనండి ఒక్కమాట!" మళ్ళీ వినిపించింది. వెనక్కి తిరిగి చూశాను. అతను ఆపాత రేషనింగు గుమాస్తా వడివడిగా వచ్చి నాదగ్గర నిలిచాడు.

ఎందుకు పిలిచారు అన్నట్లు ప్రశ్నార్థకంగా చూశాను నేను. ఏమీ మాట్లాడడానికి తోచలేదు కామోసు,

"మీరు బిర్లాలో మేనేజరటగా?" అన్నాడు.

తల వూపాను.

మళ్ళీ ఓనిముషం ఆగాడు.

"మీకు తెలుసా?" అని అడిగాడు.

"ఏమిటి?"

నీళ్ళు నములుతూ చెప్పాడు, "నా వుద్యోగం పోయింది. ఇల్లు జంజాటకమై పోయింది."

"... ...?"

# మారేలోకం!

అధికారి కర్కశ స్వరానికి సత్యం తలవంచుకుని నిలబడ్డాడు. తప్పుక పోవడానికి మార్గాలు ఏవీ కనుపించడంలేదు. అధికార గర్వంతో తన ఎదుట నిలచిన సర్కిలు నిప్పులు కక్కుతున్నాడు. గాలి కబురుకు ప్రాణంయిచ్చి, స్వయంగా వచ్చి యిల్లంతా గాలించి, కిరసనాయిలు డబ్బా బయటకు లాగాడు. జీవితంలో క్రుంగిపోతున్న అతనిగుండె కలుక్కుమన్నది. ఆ కిరసనాయిలు డబ్బా తన స్వంత వాడుకకు ఎక్కువ డబ్బు చెల్లించి కొన్నదే. కాని అమ్మిన వాడికి లేని నేరం, కొన్న తనమీద ఆరోపింపబడింది.

బూటు మడమతో గట్టిగా చప్పుడు చేసి, "ఏమిటి యింకా ఆలోచిస్తావ్...స్టేటుమెంటు వ్రాసి యివ్వు ?—" సర్కిలు బెదిరించాడు. దైన్యంగా శూన్యంలోకి చూసి కంటతడి పెట్టాడు సత్యం. పెండ్లి పేటాకులులేని అతనికి యీ సంఘటనలో

r all Varieties of :

HIGH CLASS TOILETRIES SUCH AS
POMADES, SOAPS, HAIR OILS
FACE POWDERS Etc.

VISIT :

## SARWAJANA STORES,

**NEAR POST OFFICE,**

**FORT, KURNOOL.** N. S. Rly.

# న వో ఢ

అత్యుత్తమ శృంగార కావ్యము.
విషయ మాధుర్యమును గుఱించి
విశేషించి వ్రాయనక్కరలేదు.
వివాహితులు తప్పక చదువతగిన గ్రంథము.

వెల 1—8—0

# ప్రభాతరేఖలు

[సుప్రసిద్ధి వహించిన ఖండకావ్యము]

వరములకు : : : వెల 0—12—

ఎ. ఈశ్వరయ్యశెట్టి అండ్ సన్సు,
పేపర్ మర్చంట్సు కర్నూలు.

